ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.10.11.2024 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తనను ముఖ్యమంత్రిని చేసిన మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మలేషియా పారిశ్రామిక వేత్తలను కోరారు.
3. ధాన్యానికి బోనస్ దాటవేసేందుకే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు ఆలస్యం చేస్తున్నదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు.
4. ఏడాది పాలనలోనే తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని నష్టం చేసిందని బీఆర్ఎస్ నాయకులు తారక రామారావు, హరీష్ రావు ఆరోపించారు.

---------------------------

**CM-MBNR**

గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తికాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఎటువంటి పరిశ్రమలు, ప్రాజెక్టులు జిల్లాకు అందలేదని, ఇప్పటికి వలసలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలంలోని అమ్మాపూర్ లో కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

తనను ముఖ్యమంత్రిని చేసిన మహబూబ్ నగర్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ఆయన ప్రకటించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టులను పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కురుమూర్తి స్వామి ఆలయం వద్ద 110 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మాణానికి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

**STRINGER**

-----------------------

**SRIDHAR BABU**

తెలంగాణలో సరళతర వాణిజ్య విధానాల ఫలితంగా దేశంలో ఎక్కడా లేని విధంగా పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూల వాతావరణం ఏర్పడిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు చెప్పారు. మలేషియాలో జరిగన తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. కౌలాలంపూర్ లో పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. భారత దేశంలో పెట్టుబడుల కోసం వచ్చే వారికి హైదరాబాద్ నగరం ప్రవేశద్వారం లాంటిదని అన్నారు. డిసెంబర్ నాటికి హైదరాబాద్ సందర్శించేందుకు మలేషియా పారిశ్రామిక వేత్తలకు తగిన ఏర్పాట్లు చేస్తామని శ్రీధర్ బాబు తెలిపారు.

**MSL**

---------------------------

**BANDI SANJAY**

వరి ధాన్యానికి బోనస్ ఎగవేసే దృష్టితో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులో ధాన్యం

కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రణాళికకు ఆచరణకు పొంతన లేదని బండి సంజయ్ విమర్శించారు. ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో పనిచేయడం లేదని అంటూ ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**PTC**

------------------------------

**PONNAM SURVEY**

కుల గణనపై బీజేపీ తన వైఖరిని స్పష్టం చేయాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ అంశపై బీజేపీ చేస్తున్న ప్రకటనల పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంతకు కులగణనను బీజేపీ సమర్థిస్తున్నట్లు.. వ్యతిరేకిస్తున్నట్లూ అని ప్రశ్నించారు. శతాబ్దాలుగా ఉన్న అసమానతలకు అంతం పలికే లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తుందని హుస్నాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చారిత్రాత్మక ఘటన అని, ఈ సర్వేలో సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని, సంక్షేమ పథకాలపై దీని ప్రభావం ఉండదని స్పష్టం చేశారు.

**PTC**

-------------------------

**SURVEY**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముమ్మరంగా కొనసాగుతున్నది. ఆసిఫాబాద్ జిల్లాలో తొలి రోజునే 5 వేల 244 ఇళ్లలో సర్వే పూర్తి చేశారు. రెండవ రోజున 5 వేలకు పైగా కుటుంబాల సర్వే నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా పుల్ కల్ మండలంలోని గొంగులూరులో కలెక్టర్ వల్లూరి క్రాంతి సమగ్ర కుటంబ సర్వేను పరిశీలించారు. కుటుంబ సర్వే సందర్భంగా ఎన్యూమరేటర్లు ప్రజలను ఓటీపీ గురించి గానీ, సర్వేకు సంబంధించిన లింక్ ల గురించి గానీ అడగరాదని ప్రజలు కూడ ఇవేవి తెలపరాదని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. దామరచర్ల మండలంలోని వాడపల్లిలో లక్ష్మీపురం, గాంధీనగర్ ప్రాంతాల్లో కుటుంబ సర్వేను కలెక్టర్ సమీక్షించారు.

**PTC'S**

-------------------------

**CJI**

జస్టిస్ సంజీవ్ ఖన్నా 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా రేపు ప్రమాణ స్వీకారం చేస్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ లో జరిగే కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా చేత నూతన ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

**PN**

-------------------------

**LEAD KTR**

సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇంటికి వచ్చిన అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.టీ. రామారావు ప్రజలన కోరారు. హన్మకొండలోని బాల సముద్రంలో ఆయన

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత సంవత్సరం వరంగల్ లో వెల్లడించిన రైతు డిక్లరేషన్ లో గానీ, కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో గానీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. కులగణన బీసీలను తప్పుదోవ పట్టించేందుకేనని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

**PTC**

---------------------------

**KTR**

ఏడాది కంటే తక్కువ కాలంలోనే అధికార కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు కోలుకోలేని విధంగా నష్టం చేసిందని తారక రామారావు ఎక్స్ పోస్ట్ లో విమర్శించారు. అన్ని రంగాల్లోనూ పాలనాపరమైన వైఫల్యాలకు, సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిహ్నంగా నిలిచిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన ఆరు గ్యారెంటీలు, 420 వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా ఏ విధంగా విజయోత్సవం జరుపుకుంటుందని ఆయన ప్రశ్నించారు. ఒక పక్కన పేద రైతులు రుణమాఫీ లేక పెట్టుబడి లేక బాధపడుతుంటే ప్రభుత్వం ప్రజాధనాన్ని ఉత్సవాల మీద వృధా చేస్తోందని ఆయన ఆరోపించారు. విజయోత్సవం జరుపుకోవడం బదులు కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల పండుగ జరుపుకోవాలని ఆయన హేళన చేశారు.

**X**

--------------------------------

**HARISH**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నిధులను ఇతర రాష్ట్రాలకు పంపుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు మాజీమంత్రి హరీష్ రావు ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చెప్పినవన్నీ అబద్దాలేనని ఆయన ఈ రోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో అన్నారు. ముఖ్యంగా రుణమాఫీ, రైతుబంధు, ధాన్యానికి బోనస్ వంటివన్నీ అవాస్తవాలని హరీష్ రావు తెలిపారు. గత 11 నెలల కాలంలో వందలాది ఇల్లు కూల్చివేశారని ఒక్క ఇల్లు కూడ నిర్మించలేదని అన్నారు.

**DESK**

---------------------------

**FIRE**

ముంబై నుంచి హైదరాబాద్ కు 65వ జాతీయ రహదారిలో కార్లను తరలిస్తున్న కంటైనర్ కు సంగారెడ్డి జిల్లాలో అగ్ని ప్రమాదం సంభవించింది. నాలుగు కార్లు పూర్తిగా దగ్ధం కాగా మరో నాలుగు కార్లు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. అగ్నిమాపక దళం మంటలను అదుపులోకి తెచ్చింది. ప్రమాద కారణాలు తెలియలేదు. ఈ ప్రమాదం వల్ల జాతీయ రహదారిపై కిలో మీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

**PTC**

------------------------

**PONNAM SPORTS**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో 14 ఏళ్ల లోపు వారి రాష్ట్ర స్థాయి హాండ్ బాల్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు.

**PTC**

---------------------------

## EYE CARE

ఈనెల 7 నుంచి 14 వరకు నేత్ర పరిరక్షణ వారోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఈ రోజు హైదరాబాద్ లో అవగాహన నడకను నిర్వహించింది. చిన్న పిల్లల నేత్ర ఆరోగ్యంపై అవగాహన ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

**DESK**

------------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 10th NOVEMBER 2024**
**JNR:BSR (Released at 15:30.) PAGE NO: 01**

**CM- MBNR** :

Chief Minister Revanth Reddy criticized that the projects in Mahabubnagar district could not be completed due to the negligence of the previous rulers. He said no industries and projects came to the district during the BRS regime and migration was still continuing. On the occasion of Brahmotsavams of Lord Kuru Murthy at Ammapur in Chinna Chintakunta mandal of the district, the Chief Minister visited the temple and performed special pujas. He also announced that mahabubnagar district, which made him the chief minister, would be developed in all respects. He assured that Maktal, Narayanpet and Kodangal projects will be completed. The Chief Minister laid the foundation stone for the construction of a ghat road and an elevated corridor at kurumurthy swamy temple at a cost of Rs 110 crore rupees.

10 STRINGER

**K T R:**

BRS Working President K T Rama Rao blamed the leadership of the ruling party for causing irreparable damage to Telangana in less than one year. He